


## నేటి నుండి రెక్కల రామక్క జాతర ప్రారంభం

4

# నవభూమి

## జిల్లా అనుబంధం

18 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


### క్షేత్ర స్థాయిలో

# కలెక్టర్ పరిశీలన

- ఆశ్రమ వసతి గృహాల్లో పనుల పురోగతి పరిశీలన
- విద్యార్థుల యోగక్షేమాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్







**పాల్వంచ ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ ఆశ్రమ వసతి గృహంలో చేపడుతున్న పనుల పురోగతిని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహం, పాఠశాలల్లో చేపడుతున్న విద్యుదీకరణ పనులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11 మరుగుదొడ్ల మరమ్మత్తులు రేపటిలోగా పూర్తిచేసి, విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చి, మిగతా మరుగుదొడ్ల మరమ్మత్తుల పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థులు బట్టలు ఆరబెట్టేందుకు గాను ఏర్పాటు చేసిన పైప్ ఫిట్టింగ్, తాడు పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేసి, జిల్లాలోని మిగతా వసతి గృహాల్లో కూడా ఇదే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులకు ఏర్పాటుచేసిన బెడ్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటి వరకు ఎన్ని బెడ్లు అందుబాటులోకి వచ్చినవి, ఇంకా ఎన్ని రావలసి ఉన్నాయని ఆరా తీశారు. విద్యార్థులు అందరికీ సరిపడా బెడ్లను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

వసతి గృహంలో చేపడుతున్న పైప్ లైన్ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ప్రధానోపాధ్యాయుడు బద్రు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు కేటాయించిన భూమిని

# ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి



8

# అలసత్వం ప్రదర్శిస్తే ఊరుకోం

- సంస్థ ఉన్నతికి అహర్నిశలు కృషి చేసే వాళ్లకే కంపెనీలో చోటు
- ప్రతి విభాగం అధిపతి రానున్న పదేళ్ల కోసం భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలి
- లక్ష్యాల సాధనలో ఉద్యోగులను భాగస్వాములను చేయాలి
- క్షేత్ర స్థాయి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి
- సమీక్షలో సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టీకరణ



**కొత్తగూడెం ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కాలరీస్ సుస్థిర భవిష్యత్తే ప్రతీ ఒక్క అధికారి, ఉద్యోగికి ప్రథమ కర్తవ్యం కావాలని, ఇందుకోసం అందరూ తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాల్సిందేనని, అలసత్వం ప్రదర్శించే వాళ్లకు కంపెనీలో స్థానం ఉండదని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ స్పష్టం చేశారు. పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవడానికి వీలుగా సంస్థ భవిష్యత్ కోసం వచ్చే పదేళ్లకు అవసరమైన ప్రణాళికలను ప్రతీ విభాగం అధిపతులు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణిలో పని చేస్తున్న అందరికీ కంపెనీ అభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పునరుద్ఘాటించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల జీఎంలు, 39 గనులకు సంబంధించిన ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లతో తొలిసారిగా సింగరేణి భవన్ లో ఒక్కొక్క ఏరియా జీఎంతో ముఖాముఖి సమీక్ష నిర్వహించారు. ఇందులో ఆయా ఏరియాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన పురోగతిని తెలుసుకొని రానున్న 43 రోజుల్లో మిగిలిన లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా సాధించాలని ఆదేశించారు. రోజుకు 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలన్నారు. అలాగే 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. బొగ్గు ఉత్పత్తిలో రక్షణ, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, అదే సమయంలో రవాణా విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బొగ్గు రవాణా సాఫీగా జరిగేలా రైల్వే, వినియోగదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఉండాలన్నారు. నూతన గనుల విషయంలో అపరిష్కృతంగా ఉన్న భూ సేకరణ, పర్యావరణ అనుమతులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంబంధిత కార్పోరేట్ జీఎంలకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల తాను బెల్లంపల్లి, రామగుండం రీజియన్లలోని 20 గనుల్లో చేపట్టిన పర్యటనలో కార్మికుల నుంచి తెలుసుకున్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల్లో నైపుణ్యాల పెంపుదల, గనుల్లో మ్యాన్ రైడింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర అన్ని అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. సంస్థ నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్పోరేట్ జీఎంలు తోడ్పాటు అందించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రక్షణ, నాణ్యత పెంపుదలతోపాటు, భూ గర్భ గనులకు సంబంధించి టబ్బులను అందుబాటులో ఉంచేలా చూడటం, ప్రాసెస్డ్ ఓవర్ బర్డెన్ నిల్వలను ఉంచుకోవడం, మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, గైర్హాజరీలను నివారించేలా కౌన్సిలింగ్ నిర్వహించడం తదితర అన్ని చర్యలను చేపట్టడం ద్వారా ఉత్పత్తికి దోహదపడవచ్చన్నారు. ప్రతీ ఉద్యోగి, అధికారి ఒక జట్టుగా పనిచేస్తూ సంస్థ ను అగ్రస్థానంలో నిలబెట్టాలన్నారు. ఉద్యోగులు, అధికారులు ప్రతీ ఒక్కరూ రోజుకు 8 గంటల పాటు కచ్చితంగా పనిచేస్తూ బాధ్యతలు నిర్వర్తించాల్సిందేనని స్పష్టం చేశారు. మస్టర్ పడి బయటకు వెళ్లే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ప్రతీ ఉద్యోగి విధులకు సకాలంలో వచ్చేలా చూడాలని, గ్రేస్ టైమ్ వరకు మస్టర్ నమోదుకు అనుమతించొద్దన్నారు. సంస్థ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ పనిచేస్తున్నామా? లేదా అన్నది ఆత్మ పరిశీలన చేసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ(ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వేంకటేశ్వర్లు ( పీ అండ్ పీ), అడ్వైజర్(ఫారెస్ట్రీ) మోహన్ పర్గేన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్ డీ ఎం. సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, ప్రాజెక్టు అధికారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

### రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు

### సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్




**ములకలపల్లి ఫిబ్రవరి 17 నవభూమి:** డీసిబి బ్యాంక్ రైతు రుణాలు తీసుకున్న వ్యక్తుల పేరుతో రైతులను బెదిరింపులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోబోమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసిసిబి బ్యాంక్ అధికారులు రైతులను వారి ఇండ్ల దగ్గరికి వెళ్లి బెదిరిస్తూ రైతుల ఇంట్లో ఉన్న సామాన్లను ఎత్తుకొస్తూ రైతులను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని, ఇటువంటి వేధింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. రెండు లక్షల దాటిన రైతు రుణాలు వివిధ సాంకేతిక కారణాల వల్ల మాఫీ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు.ప్రభుత్వం వెంటనే రెండు లక్షల లోపు ఉన్న ప్రతి రైతు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి ఎకరాకు 15 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా దీంట్లో కొర్రీలు పెట్టి ఎకరాకు 12 వేల రూపాయలు రెండు ఎకరాల లోపు జమ చేసిందని మిగిలి ఉన్న రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులపై డిసిజిబి బ్యాంక్ అధికారుల దాడులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఊకంటి రవికుమార్, మంచాల సారయ్య, గుగులోతు హేమని, శనగాని వినోద్, మద్దిబోయిన పేరయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అపార్ నమోదు వేగవంతం చేయాలి

### విద్యాశాఖ జిల్లా కో - ఆర్డినేటర్లు

### మందకొడిగా ప్రైవేట్, వెల్ఫేర్ పాఠశాలల నమోదు





**ఇల్లెందు టౌన్ ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** అపార్ నమోదు పరిశీలనకు గాను జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు, నాగరాజ శేఖర్ సోమవారం ఇల్లదు మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలలు, వెల్ఫేర్ పాఠశాలలను సందర్శించారు. సందర్శన అనంతరం సాయంత్రం 3 గంటలకు మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలల వారీగా రివ్యూ చేశారు. అపార్ నమోదులో ఉన్న సందేహాలను నివృత్తి చేసి, వెంటనే అన్ని పాఠశాలల్లో అపార్ నమోదు చేసుకునే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి టి వి ఆర్ ఎన్ స్వామి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్, సిసిఓ, సిఆర్పీ లు సురేష్ , ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# 21న ఖమ్మంలో హమాలీ రాష్ట్ర మహాసభలు

### ■ జయప్రదం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ

### టీయుసిఐ ఆధ్వర్యంలో కార్యక్రమం



**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 17 :**ఈనెల 21న ఖమ్మం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సత్తుపల్లి సివిల్ సప్లై కార్మికులతో పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ( టి యు సి ఐ)జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 3 లక్షల పైగా వివిధ రంగాలలో హమాలీ, మిల్ కార్మికులు ఎగుమతి, దిగుమతుల రంగంలో పనిచేస్తున్నారన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలకులు నేటికి ఎటువంటి చట్టబద్ధమైన హక్కులు కల్పించకపోవడం దారుణం అన్నారు. పాలకుల నిర్లక్ష్యం మిల్లు యజమానుల దోపిడీ హమాలీ కార్మికులను వేధిస్తోందన్నారు.కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమదోపిడికి గురవుతున్నారన్నారు. అంతేకాకుండా కార్మికుల యొక్క వేతన ఒప్పందాలు వ్యాపార వర్గాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉన్నాయన్నారు. పని భద్రత హక్కుగా లేకపోవడం వల్ల చాలా దయానియమైన స్థితిలో కార్మికుల జీవిస్తున్నారన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. చట్టబద్ధహక్కులు కల్పించాలన్నారు. అనేక పోరాటాలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందన్నారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వంలోని మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారాల్లోకి వస్తే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానాలు ఇవ్వటం జరిగిందన్నారు. అంతేకాకుండా హమాలీ అండ్ మిల్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి దాని ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయినప్పటికీ నేటికీ అమలు చేయడం లేదన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు సవరిస్తామని అనేక సభలలో ప్రస్తావించారన్నారు. సంవత్సరం కాలం అధికారం లోకి వచ్చి చేసిన మార్పులు ఏమీ లేవు అన్నారు. హమాలీలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. హమాలీల హక్కుల కోసం, హమాలి అండ్ మిల్ వర్కర్స్ సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 21న ఖమ్మంలో జరుగు రాష్ట్ర మహాసభకు హమాలీ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అమర్లపూడి శరత్ కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీలు బిచ్చాలు, కృష్ణ,, రమేష్, వెంకటేశ్వరరావు,అత్తవాలి, రాజు, వీరయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని రేగా యూత్ రక్తదాన శిబిరం





**బూర్గంపాడు ఫిబ్రవరి 17 నవభూమి:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకొని రేగా యూత్ బానోత్ శ్రీను ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలం రాజీవ్ నగర్ కాలనీ సత్యసాయి స్కూల్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పాల్గొని ముందుగా కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేసి కేక్ కటింగ్ నిర్వహించడం జరిగినది. అటు పిమ్మట రక్తదాన శిబిరాన్ని ప్రారంభించడం జరిగినది. వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయడం జరిగినది. వారితోపాటు సుమారుగా 100 మంది యువకులు కెసిఆర్ జన్మదిన సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధించడంలో కెసిఆర్ ముందుండి నడిపించి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగినదని. కెసిఆర్ పాలనలో 10 సంవత్సరాలు పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని దానిలో ఎటువంటి సందేహం లేదు అని వారు ఈ సందర్భంగా అన్నారు. కానీ నేడు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కి పోతుందని వారు అన్నారు. ఆ భద్రాచలం శ్రీరాముని ఆశీస్సులు కెసిఆర్ కి ఎల్లవేళలా ఉంటాయని వారు అన్నారు. ఈ సందర్భంగా రేగా యూత్ రేగా కాంతారావు ని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్, పోడియం ముత్యాలమ్మ, ఉద్యమకారులు పోయం నరేందర్, సారపాక టౌన్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, బొల్లు సాంబశివరావు, బిట్ర సాయిబాబా, వోలదాసు సాలయ్య, పూర్ణ, లక్ష్మి రెడ్డి, బొబ్బిలి, కనకాచారిగూగుల్లో అశోక్ కృష్ణ, చెరికాని శివ, ఎక్స్ ఎంపిటిసి వెంకటరమణ పంగి సురేష్, చరణ్, మిట్ట కంటే సురేందర్ రెడ్డి, అలీమ్ పాషా, సూది పాక ఈశ్వర్, సాయి, వంశీ, సాయి, శ్రీను, నాని, కుర్సం వెంకన్న, తుంగ నాగయ్య, తుపాకుల రవి, ఉప్పుసాక సురేష్, కోట జయరాజ, శ్రీను, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

# బాలానగర్లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు బాలనగర్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈమెరకు పెద్దయ్యపల్లి చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి కేకులు ఒకరికొకరు తినిపించుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ లు వెంకట చారి, లింగు నాయక్, పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రావ్, ప్రధాన కార్యదర్శి గుండెడ్ చెన్నారెడ్డి, గోపాల్ రెడ్డి, బాలు నాయక్, జగన్ నాయక్, సుప్ప ప్రకాష్, గోపీ నాయక్, నాగేందర్ నాయక్, హరికిషన్, నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ జాతిపితగా, తెలంగాణ రాష్ట్రం సాధించిన నేతగా కేసీఆర్ చరిత్ర పుటల్లోకి ఎక్కారని గుర్తు చేశారు. రాబోయే కాలంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని, స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటాపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు, లక్ష్మారెడ్డి అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## కుంభమేళాకు వెళ్లిన ఇంట్లో చోరీ



**ములకలపల్లి ఫిబ్రవరి 17 నవభూమి:** ములకలపల్లి మండలంలోని జగన్నాథపురం ప్రధాన సెంటర్లోని జయవరపు నరేష్ - వరలక్ష్మి దుకాణంలో చోరీ జరిగినట్లు సమాచారం. సదరు వ్యాపారులు ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు వెళ్లిన క్రమంలో ఆ ఇంట్లో దొంగతనం జరిగినట్లు తెలిసింది. ఆగంతకులు ఇంటి వెనుక తలుపు గొళ్లెం పగులగొట్టి, ఇంట్లోకి ప్రవేశించి, బంగారంతోపాటు విలువైన వస్తువులు చోరీ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. చోరీ విషయాన్ని గమనించిన బాధిత కుటుంబీకులు స్థానికుల సహాయం తో ప్రయాగ్ రాజ్ నుండి పోలీసులకు సమా చారం ఇవ్వగా వారు విచారణ చేపట్టారు. ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ ను వివరణ కోరగా విచారణ చేపట్టామని తెలిపారు. దీనిపై బాధితుడు నరేష్ ను వివరణ కోరగా చోరీ జరిగింది నిజమే అని మేము ప్రయాగ్ రాజ్ నుండి వచ్చాక ఏమేమి దొంగతనం జరిగింది, వాటి విలువ ఎంత ఉంటుంది అనే విషయాలు వెలుగులోకి వస్తాయని ప్రస్తుతం ఇంటికి కాపలాగా తన అత్త మామలు ఉన్నట్టు వెల్లడించారు.

## నూతన ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్ జాయినింగ్



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 17:** డీఈవో ఆర్డర్స్ ప్రకారం 2008 డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లను సోమవారం ఎంఈఓ బి మురళీ మోహన్రావు పరిశీలన చేశారు. డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించి ఎంపీపీ ఎస్ మీనవోలు పాఠశాలకు కె ఆది నారాయణ,ఎంపీపీ ఎస్ పెద్ద గోపవరం పాఠశాలకు కృష్ణవేణి అభ్యర్థులను ఎంఈఓ కౌన్సిలింగ్ నిర్వ హించారు. కౌన్సిలింగ్ చేసిన అభ్యర్థులను సోమవారం పాఠశాలలలో జాయిన్ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు అధ్యక్షుడు బి మదన మోహన్ రెడ్డి,యుటిఎఫ్ అధ్యక్షులు అనుమోలు కోటేశ్వరరావు,మండల యూనియన్ నాయకులు సంగిరెడ్డి, రాఘవ,భరత్,త్రివేణి,జ్యోతి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు

### కేక్ కట్ చేసిన మల్లెల రవిచంద్ర

**పాల్వంచ ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మొట్ట మొదటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజు వేడుకలను సోమవారం పాల్వంచలో గట్టాయిగూడెం బిఆర్ఎస్ యూత్ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్లెల రవిచంద్ర కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన ఘనత కేసీఆర్ కే దక్కిందని తెలిపారు. కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మల్లెల రవిచంద్ర ను యూత్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కాంపాటి మహేష్, కాంపాటి దుర్గా ప్రసాద్, జెట్టి శ్రీకాంత్, రంజిత్, పెప్సీ సమ్మయ్య గౌడ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల ప్రతిభకు పట్టం కట్టిన వేమన పద్య గళార్చ

■ **శతక పద్యాలతో వేమన,సిపి.బ్రౌన్ లకు నివాళి ఘటించిన విద్యార్థులు**

**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 17 :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి మండలానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్ధులు రెండు వందల మంది ఏకగళంతో చూడకుండా వంద వేమన పద్యాలను పఠించి తెలుగు భాషలో తమకు గల ప్రతిభను ప్రదర్శించి ప్రశంసలు పొందారు. సోమవారం జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా గార్లపాటి, బొల్లేపల్లి స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు శాఖ,ఆషా స్వచ్ఛంద సంస్థ,లైవ్ స్వచ్ఛంద సంస్థ, సృజన,మండల విద్యా శాఖల సహకారంతో వేమన శతక పద్య గళార్చన జరిగింది. అరగంట సేపు విద్యార్థులు వంద వేమన పద్యాలను చూడకుండా చదివి తెలుగు భాషలో తమకు గల ప్రతిభను ప్రదర్శించిన తీరు ఆహూతులను అలరించింది. బాల, బాలికలు వారి అభినందనలను, కరతాళ ధ్వనులను అందుకున్నారు. అనంతరం జేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.గోపి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యార్థికారి నక్కా రాజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులలో తెలుగు భాషపట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారిని ప్రోత్సహిస్తున్న నిర్వాహకులను, సహకరిస్తున్న సంస్థలను అభినందించారు. కేవలం మూడు నెలల వ్యవధిలో విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయు లను,పాఠశాలల యాజమాన్యాలను అభినందించారు. విద్యార్దులకు బాల్యం నుండే సామాజిక స్పృహను, నైతిక విలువలను,జ్ఞాపక శక్తిని పెంపొందించు కోవడానికి వేమన శతకం ఉపకరిస్తుందన్నారు. ఆషా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సత్తుపల్లి పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద బాబు కార్యక్రమంలొ పాల్గొనడం సంతోషం కలిగించిందన్నారు. శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తరపున విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,పాఠశాలలకు జ్ఞాపికలు అతిథుల చేతుల మీదుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఇతర ప్రాంతాలు తిరుమలాయపాలెం మండలం కాకారవాయి ఉన్నత పాఠశాల,కల్లూరు ఎన్నెసి.పాఠశాల విద్యార్థులతో పాటు సత్తుపల్లి మండలం నుండి పాల్గొన్న ప్రభుత్వ బాలుర హైస్కూల్, ఎన్టీఆర్ నగర్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ పాత సెంటర్, డాక్టర్ కెకెఆర్.గౌతమ్ స్కూల్, వివి.విద్యాలయం, కేపీఆర్.గౌతమ్ స్కూల్, విశ్వశాంతి విద్యాలయం, టాలెంట్ స్కూల్ పాఠశాలలను నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బొల్లేపల్లి మధుసూదనరాజు, గంధ్ర కిషోర్ రెడ్డి, పసుపులేటి నాగేశ్రరావు,జేవీఆర్ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పూర్ణచంద్రరావు, విశ్రాంత ఉపాధ్యాయులు కళ్యాణశర్మ,అయ్యదేవర శేషగిరిరావు, మాలతి,కళ్యాణ శర్మ, మల్లికార్జునరావు, రమణమూర్తి, స్వచ్ఛంద సంస్థల నుండి గట్టె వాసు,గంధ్ర కిషోర్ కుమార్ రెడ్డి, దొడ్డా కృష్ణయ్య,పసుపులేటి నాగేశ్వరరావు,పల్లం పిచ్చయ్య,కాశీం,ఎన్.ప్రసాద్ కళాశాల సిబ్బంది పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.









# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





**అశ్వారావుపేట రూరల్ ఫిబ్రవరి 17 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజక వర్గం అశ్వారావుపేట మండలం అశ్వారావుపేట లో సోమవారం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు జన్మదినం సందర్భంగా అశ్వారావుపేట మాజీ శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వర రావు అదేశాల మేరకు మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంకా ప్రసాద్, వైస్ ఎంపీపీ చిట్టూరి ఫణీంద్ర,



అశ్వారావుపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో మొక్కలు నాటి, అలాగే కేక్ కటింగ్ చేసి కేసిఆర్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొందరికి మొక్కలు పంపిణీ చేసి స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నందు పేషెంట్లకు రస్క్, పండ్లు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసిఆర్ సారథ్యంలో హరిత హారం పేరుతో సుమారు 7.5 శాతం అడవులను పెంచిన ఘనత కేసిఆర్ కే చెందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు,పెరాయి గూడెం టౌన్ పార్టీ ప్రెసిడెంట్ చిప్పన పల్లి బజారయ్య, నియోజక వర్గ నాయకురాలు వగ్గెల పూజ,మండల నాయకులు తాడేపల్లి రవి, మందపాటి మోహన్ రెడ్డి, కాసాని చంద్రమోహన్ తాళంసూరి, అశ్వారావుపేట యూత్ నాయకులు, గోవింద్, బుజ్జిబాబూ, శెట్టిపల్లి రఘురాం, కలపాల సురేష్, చుండ్రు సత్యనారాయణ, నక్క రాంబాబు, హుస్సేన్, జోసెఫ్, వెంకన్న బాబు, ఆళ్ళ రాంబాబు, తగరం హరిక్రిష్ణ, అమీర్, అనీల్, సోమనీ రమేష్, బాలి కిరణ్, హేమంత్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూమి సర్వే చేశారు పట్టాలు ఇవ్వడం మరిచారు

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి

## పట్టాలు ఇవ్వాలని ఏపీఓ డేవిడ్ రాజ్‌కు వినతి



**భద్రాచలం పిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** పోడు భూములు సర్వే చేసి పట్టాలు ఇవ్వడం మరిచారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి అన్నారు. దుమ్ముగూడెం మండలం పెదనల్లపల్లి గౌరారం సంగం గ్రామాలకు చెందిన గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకి సర్వే చేసి నేటికీ పట్టాలు ఇవ్వలేదని తక్షణమే పట్టాలు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ ఏపీవో డేవిడ్ రాజ్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పోడు పట్టాలు ఇస్తామని హడావిడిగా సర్వే చేసి పట్టాలు ఇవ్వడం మరిచారని నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం పట్టాలు ఇవ్వడంలో జాప్యం చేస్తుందని విమర్శించారు. గత 30 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనుల భూములకు అధికారులు సర్వే చేశారని సంబంధించిన పత్రాలు అందించారని కానీ నేటికీ పట్టాలు మాత్రం ఇవ్వలేదని తక్షణమే అధికారులు సర్వే చేసిన పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చి రైతు బంధు మంజూరు చేయాలని పంట రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మర్మం చంద్రయ్య, రామ్మూర్తి సీతమ్మ, ఆదెమ్మ, లక్ష్మి నర్సు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెంలో ఈజీఎస్ పనులపై విన్నర్ ఫోరం తనిఖీ



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 17:** ఎర్రుపాలెం మండలంలో 1.4.2023 నుండి 31.3.2024 మధ్య కాలంలో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ పథకం ద్వారా మండలంలో చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో ఎర్రుపాలెం ఈజీఎస్ కార్యాలయంలో సోమవారం16వ విడత సామాజిక తనిఖీ విన్నర్ సభ ఎంపీడీవో బి సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ పనులపై గ్రామాల్లో 12 టీం లు ఏర్పాటుచేసి 7.2.25 నుండి 14.2.2025 వరకు ప్రతి గ్రామంలో తనిఖీ చేశారు.గ్రామాల్లో చేసిన తనిఖీ నివేదికలను తనిఖీ బృందం సభ్యులు ఎడిడిఎల్,డిఆర్ డి ఓ,డి ఆర్ డి ఏ లకు తెలియజేశారు.రికార్డులు, రిజిస్టర్లు,పని చేసిన వివరాలు జాబ్ కార్డ్స్ లో ఎప్పటికప్పుడు నమోదుచేయాల న్నారు.పనిచేసిన వారి హాజరు,కొలతలు నమోదులో తేడా ఉన్న వాటిని రికవరీ చేయాలని,పని కోరిన వారికి పని ఇవ్వలేని వారిపై చర్యలు తీసుకొని, వెంటనే పనులను పూర్తి చేయాలి అని కార్యదర్శులు,ఈజీఎస్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ మండల స్థాయి విన్నర్ ఫోరంలో డి ఆర్ డి ఓ చుంచు శ్రీనివాసరావు,డీఈవో టి సక్రియ నాయక్,డి క్యూ ఏపీ డి వీరయ్య,ఏపీ డి ఆర్ రామకృష్ణ,అంబుల్స్ పర్సన్ రమేష్ బాబు,విజిలెన్స్ సూపర్డెంట్ వివిఎస్ శాస్త్రి,ఎస్ఆర్పి సాంబశివాచారి,ఎంపీ ఓ గంధం శ్రీలక్ష్మి,ఆర్ ఐ బి రాజశేఖర్,పి ఆర్ ఏ ఈ నరేష్,ఈజీఎస్ ఏపీవో కే నాగరాజు,గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది,క్షేత్రస్థాయి సహాయకులు,మేట్లు పాల్గొన్నారు.

# నేటి నుండి రెక్కల రామక్క జాతర ప్రారంభం

- కొమరం వారి ఇలావేల్పు రెక్కల రామక్క జాతర
- రాష్ట్ర వ్యాప్తంగా తరలిరానున్న కొమరం వంశస్తులు
- ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రసిద్ధి



**గుండాల, ఆళ్లపల్లి ఫిబ్రవరి 17 వూకె రామకృష్ణ /నవభూమి ప్రతినిధి:** ఆదివాసీ సమాజంలో ఇలవేల్పు జాతరలు అత్యంత ప్రధానమైనవి. ప్రతి ఏడాది మాఘ పున్నమి తరువాత జాతరలను ఎవరి గొట్టు ఇంటి పేరు వారు వారి యొక్క వేల్పుల పండుగలను సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. ఆదివాసీ సమాజంలో గొట్లు వ్యవస్థ అతి ప్రాచీనమైనది. బేరం బోయిన వంశం రెక్కల రామక చరిత్ర అతి ప్రాచీనమైనది. ఫిబ్రవరి 18 నుండి 21 వరకు ఆళ్లపల్లి మండలం నడిమిగూడెంలో జరుగు బేరంబోయిన వంశం కొమరం వారి ఇలవేల్పు రెక్కల రామక్క చరిత్ర అతి ప్రాచీనమైనది. ఆదివాసి సమాజ మూలానికి తొలిమెట్టు ఈ జాతర. కోయ సమాజంలో గోదావరి పరీవాహక ప్రాంతంలో అనేక వేల్పు జాతరలు కలవు. అందులో ఈ వేల్పు జాతర ముఖ్యమైనది. ఎందుకంటే కోయ సమాజానికి దిశ నిర్దేశం, నాగరికత, రాజ్యపాలన, గోట్టు గోత్రాల వ్యవస్థ ఏర్పాటు చేసింది బేరంబోయిన రాజు. అందుకే దీనిని ఆదిమూలంగా కూడా చెప్పవచ్చు. బేరంబోయిన రాజు చరిత్ర టీరం పోయిన రాజు ప్రాచీన మానవుడు. ఆటవిక జీవితం గడుపుతున్న క్రమంలో పచ్చి మాంసం తిని ఒక జంతు పరిణామ క్రమ దశలో ఉన్నప్పుడు ఆ మానవ సమూహాలను మానవ నాగరికత ఏర్పాటు వైపు ఒక సంపూర్ణ మనిషిగా తీర్చిదిద్దే క్రమంలో ఈ సమాజానికి గొట్టు గోత్రాల వ్యవస్థ అవసరమని భావించాడు. నైతిక విలువలతో కూడిన జీవనం అవసరమని భావించాడు. అందుకే వివిధ గుంపులుగా ఉన్న మానవ సమూహాలను ఒక దగ్గర చేర్చి కొట్టు గోత్రాల వ్యవస్థ ద్వారా తల్లి చెల్లి అక్క బావ ఇలా వరుస వాయి క్రమం ఏర్పాటు చేయాలని సూచించాడు. ఈ క్రమంలో తనకు ఉన్న ఆరుగురు బిడ్డలను వివిధ వంశానికి ఇచ్చుకుంటూ గొట్లు తయారు చేశాడు. అందులో తనకు ఆరుగురు బిడ్డలు ఉన్నందుకు ఆరవగొట్టుకొని తాను ఏనుగు పైన రాజ్య పరిపాలన చేయాలని దక్షిణ భారతదేశంలో 18 కోయ రాజ్యాలను తీసుకున్నాడు. తదుపరి ఒకటవ గొట్టు ఏర్పాటు చేస్తూ మానవుత్పత్తికి స్త్రీ మూలం కాబట్టి మొదటి గొట్టు ఇచ్చాడు. ఈ సృష్టికి మూలం సూర్యచంద్రులు కాబట్టి సూర్యచంద్రుల కలయికతోనే సృష్టి సమతుల్యంగా ఉండి మానవ మునగడ కొనసాగుతుంది కాబట్టి రెండవ గట్టు ఇచ్చాడు. తదుపరి తన మొదటి బిడ్డ







సింగల ధర్మం ని కాటూరుడు కాటం బోయిరాలు కొడుకు ఇరుమరాజుకి ఇచ్చి మూడవ గొట్టు తయారు చేశాడు. ఉత్తర భారతదేశం లో 36 రాజ్యాలు ఇచ్చాడు. రెండో బిడ్డ మాందేవిని జలచంద్రుడికి ఇచ్చి నాలుగో గొట్టు తయారు చేశాడు. పశ్చిమ భారతదేశంలో 24 రాజ్యాలు ఇచ్చాడు. మూడవ బిడ్డ తూలు ముత్తి సాంబశివ మహారాజు కి, అదేవిధంగా నాలుగు ఐదవ బిడ్డ చందం బోయిరాలు కనకం బోయిరాలని సోడి మేడరాజుకి ఇచ్చి ఐదవ గొట్టు ఇచ్చాడు. తూర్పు భారతదేశంలో 22 రాజ్యాలు ఇచ్చాడు. అరవ బిడ్డ బైరందేవిని బార గుజ్జునికి ఇచ్చి 7వ గొట్టు తయారు చేశాడు. ఇలా అఖండ భారత దేశంని 18 దిక్కులుగా విభజన చేసి 101 కోయ రాజ్యాలు ఏర్పాటు చేశాడు బేరంబోయిన రాజు. అందుకే బేరంబోయిన రాజు పెద్ద రాజు కాబట్టి ఏనుగు మీద ఉంటాడు. మిగతా రాజులు గుర్రాలపై ఉంటారు. ఇలా కోయ రాజ్యాల స్థాపన పూర్వ కాలంలోనే జరిగింది. అందుకే కోయలను, గోండులను రాజులు అని చరిత్ర చెపుతుంది. బేరంబోయిన రాజు వంశం బోరంబోయిన రాజునే కార్తీక రాజు అంటారు. అతని భార్య ముడవగట్టు కాకేరి పూజారి గోత్రం అడబిడ్డ వరందేవి ఈమెనే ఆది శక్తిగా కూడ పిలుస్తారు. ప్రస్తుతం ఈ వేల్పు జాతర సన్నిధిలో ఆదిశక్తి రెక్కల రామక్క రూపం అని కొలవటం జరుగుతుంది. ఆదిశక్తి రూపం అడవిలో కాకి పొలుగా రూపంలో ఉంటుంది. దేవుని రూపంని కూడా పక్షి రూపంలో పకృతి అనుసంధానంగా కొలుస్తారు కొమరం వంశస్థులు.

# తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి

- గిరిజన సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎఫ్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా
- ఎఫ్‌డిఓ సుజాతకు వినతి



**భద్రాచలం పిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** తునికాకు టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎఫ్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎఫ్డిఓ సుజాతకు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్యలు మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులు, ఇతర పేదలకు తునికాకు సేకరణ రెండవ పంటగా వేసవి పంటగా ఉపాధి కల్పిస్తోందని అటువంటి తునికాకు సేకరణ ప్రక్రియను




ప్రారంభించడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని అన్నారు. ఇప్పటికే తునికాకు టెండర్లు పూర్తిచేసి ప్రూనింగ్ పనులు ప్రారంభించాల్సి ఉండగా నేటికీ టెండర్లు కూడా పిలవకపోవడం దారుణమని అన్నారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తోపాటు రాష్ట్రస్థాయిలో అధికారులకు అనేకమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ప్రభుత్వం తునికాకు ప్రక్రియను ప్రారంభించడంలో మీన మీసాలు లెక్క పెడుతోందని విమర్శించారు. ఏజెన్సీలో గెలిచిన గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపీలు తునికాకు సమస్య పై నోరు మెదపకపోవడం సిగ్గుచేటని అన్నారు.తినికాకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించి తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించక పోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏజెన్సీ వ్యాప్తంగా దిగ్బంధనం కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, మర్మం చంద్రయ్య, గిరిన సంఘం బాధ్యులు రామ్మూర్తి, ఆదయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు

# వర్షిక తిరు కళ్యాణ మహెూత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం ఫిబ్రవరి 17 నవభూమి:** అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామం నందు స్వయంభుజ వెలసిన శ్రీదేవి సమేత అభినవ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు నిర్వహిస్తున్న శ్రీదేవి భూదేవి శ్రీ అభినవ వెంకటేశ్వర స్వామి వారి తీరుకల్యాణ మహెూత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు







# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 17** :తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు కార్యాలయం నందు సోమవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ ఆదేశాలతో తెలంగాణ ముద్దుబిడ్డ, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిటి పెన్నిధి,తెలంగాణ రాష్ట్ర సాధకులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.కెసిఆర్ ప్రభుత్వ పరిపాలనను గుర్తు చేసుకుంటూ నాయకులు మాట్లాడారు.అనంతరం బనిగండ్లపాడు గ్రామంలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి మండల టిఆర్ఎస్ కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శీలం కవిత,నాయకులు శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, షేక్ మస్తాన్ వలి,సంక్రాంతి కృష్ణారావు, శ్రీపాలశెట్టి తిరుపతిరావు,బొర్రా నరసింహా రావు,జనార్ధన్ రెడ్డి,కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రేగులగండిలో లింగమంతుల స్వామిని దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే

- సాంప్రదాయ నృత్యాలతో బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు
- జాతరకు విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం







**అశ్వాపురం ఫిబ్రవరి 17 నవభూమి:** అశ్వాపురం మండలం మణుగూరు అశ్వాపురం సరిహద్దు అడవి ప్రాంతంలో ఉన్న లింగమంతుల స్వామి వారి జాతరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గుడి కమిటీ సభ్యులు సాంప్రదాయ నృత్యాలతో బాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం లింగమంతుల స్వామివారిని దర్శించుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య. అనంతరం జాతరకు వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే పాయం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాయం పాల్గొని భక్తులకు భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా ప్రసిద్ధి చెందిన లింగమంతుల జాతరను ఇంత ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు. ప్రతి ఏడాది లింగమంతుల స్వామివారిని వేలాది మంది భక్తులు దర్శించుకుంటున్నారని, భక్తుల కోరికలను తీర్చే ఆరాధ్య దైవంగా భావిస్తున్నారని లింగమంతుల స్వామి వారి గుడి దినదినంగా అభివృద్ధి చెందుతుందని, ఈరోజు స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కలిగేలా చూడాలని స్వామి వారిని కోరుకున్నానని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, ఓరుగంటి రమేష్ బాబు, గాదె కేశవరెడ్డి, మణుగూరు శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు, ఆలయ కమిటీ సభ్యులు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, లింగమంతుల స్వామి కమిటీ సభ్యులు, యాదవ సంఘం నాయకులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్: వామపక్షాల నిరసన

- రేపు నిరసన కార్యక్రమం
- వామపక్షాల జిల్లా ఉమ్మడి సమావేశంలో నిర్ణయం



**కొత్తగూడెం, ఫిబ్రవరి 17,నవభూమి ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 19న నిరసన కార్యక్రమం చేయనున్నట్లు పార్టీల జిల్లా నాయకులు వెల్లడించారు. వామపక్షాల జిల్లా సమావేశం సోమవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదరి మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ పేదలపై బారాలు మోపే బడ్జెట్ గా ఉందని బడ్జెట్ని సవరించి కార్పొరేట్లపై నాలుగు శాతం పన్నులు విధించి ప్రజల సంక్షేమ పథకాల కోసం అధికంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. అందుకు ప్రత్యామ్నాయ బడ్జెట్ను రూపొందిస్తూ కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచుతున్నామని, ప్రత్యామ్నాయ బడ్జెట్ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, దేశవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయని, అందులో భాగంగా ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వామపక్షాల ప్రత్యామ్నయ ప్రతిపాదనలు 1) దేశంలో 200 మంది శత కోటీశ్వరులపై 4 శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలి. 2) కార్పోరేట్ పన్ను పెంచాలి. 3) వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దత్తు ధరకు హామీ కల్పించాలి. 4) భీమా రంగంలో 100 శాతం ఎఫ్ఎఐ ఉపసంహరించాలి. 5) ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పగించటం ఆపాలి. 6) ఉపాధి హామి పథకం 50 శాతం నిధులు కేటాయింపులు పెంచాలి. పట్టణాలకు వర్తింప చేయాలి. 7) ఆరోగ్య, విద్యారంగాలకు జిడిపిలో 3 శాతం చొప్పున కేటాయించాలి. 8) ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంచాలి. 9) ఎస్సి, ఎసిటి రంగాలకు, మహిళా, శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి. 10) స్కీం వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రం వాటాను పెంచాలి. 11) రాష్ట్రాలకు నిధులు బదిలీ పెంచాలి. 12) పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు, సర్చార్జీలను రద్దు చేయాలి ఈ సమావేశంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ(యంఎల్) మాస్ లైన్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఎస్కే సాబీర్ పాషా, గౌని నాగేశ్వరరావు నాయకులు అన్నవరపు కనకయ్య, అన్నవరపు సత్యనారాయణ, జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్య శ్రీను, మాచర్ల శ్రీను, జె. సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వరాల గ్రామ పరిధిలో కేఎల్ఐ,భీమా కెనాల్‌లో పెరిగిన జమ్మును తొలగించండి



**వీపనగండ్ల ఫిబ్రవరి 18 నవ భూమి:**-కల్వరాల గ్రామ పరిధిలో కే ఎల్ ఐ,భీమా కెనాల్ లో పెరిగిన జమ్మూ ను తొలగించండి వీపనగండ్ల మండల కల్వరాల గ్రామ పరిధిలోని.కే ఎల్ ఐ ,భీమా కెనాల్ లలో జమ్మూ పెరగడం వలన రైతులకు సాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నాయని వెంటనే కాలువలో పూడిక తీత పనులు చేయాలని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ ఎస్ ఇ కి నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ వినతిపత్రం అందజేశారు.త్వరలోనే సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి దీనిపై పరిష్కారిస్తానని నీటి పారుదల శాఖ ఎస్ ఈ అన్నారు.

## చేను ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి




**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 17:** పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పాపటపల్లి గ్రామానికి చెందిన కొదుమూరి శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొదుమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సొంత గ్రామం పాపటపల్లి అయిన్నప్పటికీ హైదరాబాద్ లో జీవిస్తున్నానన్నారు. పాపటపల్లి రైల్వే స్టేషన్ పక్క గల మా భూమి చుట్టూ వేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వంసం చేశారని ఆరోపించారు. అధికారులు ఫెన్సింగ్ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. అదేవిధంగా పాపటపల్లి రైల్వే స్టేషన్ లో 60 ఏండ్లుగా ప్రయాణికులకు నీడనిచ్చే చెట్టును అక్రమంగా నరికి మా చేను ఫెన్సింగ్ ను ధ్వంసం చేసి తద్వారా రవాణా చేశారని ఆరోపించారు. జిల్లా అధికారులు, ఫారెస్ట్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణచేసి న్యాయం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

## 19న సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



**కొత్తగూడెం ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** బంజారా కుటుంబాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఈ నెల 19న ఘనంగా నిర్వహించాలని గిరిజన సంఘాల ఐక్య వేదిక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన ఐక్య వేదిక సమావేశం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి వేడుకలను 19న లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని ఇల్లందు క్రాస్ రోడ్డు హరిత హొటల్లో నిర్వహించేందుకు నిర్ణయం జరిగిందని తెలిపారు. వేడుకల నిర్వహణకు ప్రభుత్వం తమ సహకారం అందించనుంది, నియోజకవర్గ పరిధిలోని బంజారా కుటుంబాలు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్తోపాటు జిల్లా ఉన్నతాధికారులు ఈ కార్మిక్రమంలో పాల్గొంటారని సాబీర్ పాషా తెలిపారు.

## యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని లబ్ధి పొందాలి

### మౌలానా అబ్దుల్ రహీం ఖస్మి

**మోమిన్ పేట ఫిబ్రవరి 17( నవ భూమి):**-యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని సమాజంలో అభివృద్ధి చెందాలని మౌలానా అబ్దుల్ రహీం ఖస్మి పేర్కొన్నారు. సోమవారం మోమిన్ పేట మండల కేంద్రంలో బిస్మిల్లా బిర్యాని హోటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి యువకులు ప్రభుత్వ ప్రభుత్వ ఉద్యోగాలకై ఎదురు చూడకుండా ఉపాధి మార్గాలు ఎంచుకొని లబ్ధి పొందాలన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ఉపాధి మార్గాలు ఎంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అభివృద్ధి మండలి అధ్యక్షులు ఎస్ ఏ రఫీ, సదాశివపేట ఎంఐఎం పార్టీ మాజీ కౌన్సిలర్ షఫీయొద్దీన్, వికారాబాద్ జిల్లా మైనార్టీ సెల్ జాయింట్ కన్వీనర్ అబ్దుల్ ఘని ఖురేషి, గులామ్ ముస్తఫా ఖురేషి, ఎండి మైబూబ్ ఖురేషి, ఎండి రఫీ ఖురేషి, ఎండి షమీ ఖురేషి, ఎండి షఫీ, అబ్దుల్ కుదూస్, ఇస్మాయిల్ ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

■ **ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్**



**భద్రాచలం ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** సుదూర మారుమూల గిరిజన గ్రామాల నుండి వివిధ సమస్యల గురించి గిరిజన దర్బార్ లో విన్నవించుకోవడానికి వచ్చే గిరిజనులకు సంబంధిత యూనిట్ అధికారులు వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ గిరిజనుల సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు, కిరాణా షాపులు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుటకు, పంట పొలాలలో సోలార్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పొందడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు ఏర్పాటు కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. సింగరేణి మండలంకు చెందిన బాలు తమ గ్రామానికి కరెంట్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ములకలపల్లి మండలం చింతపేట గ్రామానికి చెందిన 57 మంది గ్రామస్తులు బోర్లు, కరెంటు మోటార్లు ఇప్పించుటకు, కామేపల్లి మండలానికి చెందిన బాలు సీసీ రోడ్డు వేయించడానికి కాంట్రాక్ట్ పనులు ఇప్పించుట కొరకు, అశ్వరావుపేట మండలం తిరుమల కుంట గ్రామానికి చెందిన గ్రామస్తులు అంగన్వాడి సెంటర్ భవనం నిర్మించుట కొరకు, గుండాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన వెంకయ్య సోలార్ విద్యుత్ ద్వారా బోర్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, సుజాతనగర్ మండలంకు చెందిన బుజ్జి జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కామేపల్లి మండలానికి చెందిన లక్ష్మి ట్రై కార్ ద్వారా బొలెరో వాహనం ఇప్పించుట కొరకు, ఇల్లందు మండలం మర్రిగూడ గ్రామానికి చెందిన సీతారాములు పోడు భూముల పట్టాలు ఇప్పించుట కొరకు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి,విడతల వారీగా వారి సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఏవో సున్నం రాంబాబు, ఎస్ఓ భాస్కరన్, ఏ పీ ఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, డిఎస్ఓ ప్రభాకర్ రావు, ఎల్ టి ఆర్ డిటి మనిధర్, మేనేజర్ ఆదినారాయణ, గురుకులం ఏవో నరేందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హెచ్ ఈ ఓ లింగ నాయక్,జేడీఎం హరికృష్ణ, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, ఇతర విభాగాల సిబ్బంది భద్రమ్మ, మమత, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

### మిర్చికి 25 వేల రూపాయలు

# గిట్టుబాటు ధర కల్పించాలి...రైతు సంఘం



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 17:** రైతుల పండించిన మిర్చి పంటకు క్వింటాలుకు 25వేల రూపాయల గిట్టుబాటు ధరను ప్రభుత్వమే ప్రకటించి కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య,మండల రైతు సంఘం అధ్యక్షుడు గొల్లపూడి కోటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆరబెట్టిన మిర్చి కల్లాలను,మిర్చి తోటలలో పనిచేస్తున్న రైతులను కలుసుకొని మిర్చి సమస్యలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అత్యధిక విస్తీర్ణంగల ఖమ్మం పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తున మిర్చి పంటను సాగు చేస్తున్నారని ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ తో మంగళవారం ఖమ్మంలో వ్యవసాయ మార్కెట్ వద్ద మిర్చి రైతులు చేయనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని రైతులను కోరారు. ఈ మహా ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గత సీజన్ లో 25 వేల రూపాయల ధర పలకగ అనంతరం కొద్దిరోజులకే ధర పతనం కావడంతో మరల ధర పెరుగు తుందనే ఆశతో అన్నదాతలు కోల్డ్ స్టోరేజీలలో మిర్చి పంటను నిల్వ ఉంచారని కానీ ప్రస్తుతం కోల్డ్ స్టోరేజీలో ఉన్న మిర్చిని క్వింటాలకు 7 వేల రూపాయలకే కొనుగోలు చేస్తు అన్నదాతలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. పంటలకు వ్యాపిస్తున్న తెగుళ్లు వైరస్ ల నుంచి పంటను కాపాడుకునేందుకు రెండు మూడు రోజులకు రెండు మూడు వేల రూపాయల ఖరీదైన పురుగు మందు లను రైతులు వినియోగించాల్సి వస్తుందని ఎకరానికి సుమారు 60 వేల రూపాయల పెట్టుబడి అవుతుందని అన్నారు. విదేశీ ఎగుమతి సుంకాలు మిర్చి రైతులకు శాపంగా మారాయని ఆవేదన వ్యక్తపరిచారు. మిర్చి ఎగుమతుల ద్వారా విదేశీ మాదక నిలువలు పెంచుకున్న ప్రభుత్వం ఆపదలో ఉన్న మిర్చి రైతులకు బోనస్ మద్దతు ధరలు ప్రకటించడం లేదని విమర్శించారు. ప్రభుత్వం మిర్చి క్వింటాకు 25 వేల రూపాయల ధరను నిర్ణయించి నాఫెడ్,మార్క్ఫెడ్ ల ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. గత సీజన్ ప్రారంభ దశలో మిర్చి క్వింటాకు 23 వేల రూపాయల ధర పలకగా నేడు 12 వేల రూపాయల కు కూడా కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. మిర్చి రైతులు పోరాటం చేయాలని పోరాటాల ద్వారానే తమకు అనుకూలమైన ధరను పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్,రైతు నాయకులు కన్నె బోయిన శ్రీనివాసరావు, గొల్లపూడి నారాయణ,మోక్షానందం, కొమ్మినేని రామారావు,శీలం రంగారావు, శీలం వెంకటేశ్వరరావు,బాపయ్య,గోపి, రైతులు,కూలీలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు: కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు

**వీపనగండ్ల, ఫిబ్రవరి 18 నవభూమి** :-వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు 71 వ జన్మదిన సందర్భంగా రైతుబంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ వృద్ధులకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,, కెసిఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ పార్టీ వచ్చే స్థానిక ఎన్నికలలో విజయం ఖాయమని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా అందరికీ రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ వి నారాయణరెడ్డి, ఆవుల రామచంద్ర, నరేందర్, రాము, విష్ణు, శేఖర్, ఎండి రుక్కుద్దీన్ పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**పాల్వంచ ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, రైతుల ఆత్మ బంధువు కెసిఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కెసిఆర్ జన్మదినం సంబరాలు జరుపుకున్నారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా, వృక్షార్చన లో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ బ్యాంకు వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్ పటేల్, తైక్వాండో ఇంటర్నేషనల్ క్రీడాకారిణి బి ఆర్ ఎస్ జిల్లా మహిళా నాయకురాలు సింధు తపస్వి, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షులు మంజుల, బేతంశెట్టి విజయ్, శీలం సమయ్య గౌడ్, హర్ష, అఖిల్, మహర్షి, వీరన్న, రామారావు, బాబు, దరమెళ్ళ మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.











## కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

- ఏర్పాట్లపై జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్,పిఎం కవితా నాయుడు సమీక్ష



**కొత్తగూడెం ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఈ నెల 22, 23 తేదీల్లో జరిగే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీల నిర్వహణ ఏర్పాట్ల పనులపై సోమవారము జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్, పిఎం కవితా నాయుడు గారు కార్పొరేట్ ఏరియా ఈఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భముగా కవితా నాయుడు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో నిర్వహించే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీలలో పాల్గొనే 10 బొగ్గు సంస్థల క్రీడాకారులకు ఎటువంటి



అసౌకర్యం కలుగకుండా, అదే విధముగా ప్రకాశం స్టేడియం నందు క్రీడలకు కావలసిన ఏర్పాట్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ పోటీలను విజయవంతముగా నిర్వహించాలని ఈఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల ల కమిటీ సభ్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం(ఈఎం) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) లు జి.రాజేంద్ర ప్రసాద్, అజయ్ కుమార్, వై.వి.ఎల్.వరప్రసాద్, బి.శివ కేశవ రావు, కే.నారాయణ రావు, బి.రాజ గోపాల్, ఏసిఎంఓ కే.నాగరాజు, ఎస్ఈ(ఈఎం) రామ శేషయ్య, మేనేజర్(ఫారెస్ట్రి) ఆర్.బి. డేవిడ్ అభిలాష్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యం.డి. జాకీర్ హుస్సేన్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, సివివిఎస్ మూర్తి, మరియు పర్సనల్, ఈఎం, సెక్యూరిటీ, సివిల్, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్, పర్చేస్, ఫారెస్ట్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులు మరియు సిబ్బంధి పాల్గొన్నారు.

## ఏన్కూర్‌లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**నవభూమి, ఏన్కూర్,ఫిబ్రవరి 17:** ఏన్కూర్ లో బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ ఆధ్వర్యంలో సోమవారం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్నారం క్రాస్ రోడ్ నుండి మండల పరిధిలోని నాచారం శ్రీ అద్భుత వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ గారి ఆధ్వర్యంలో కెసిఆర్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు. అనంతరం వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని దేవాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం మండల కేంద్రంలోని చర్చి, మసీద్ లోప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, దిశా మాజీ జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, మోహన్ రావు, బాలాజీ, అజ్మీర రైలు, పూర్ణ కంటి నాగరాజు, ఎస్కే కాసిం, కడియాల సుధాకర్, చీటీ కోటేశ్వరరావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా
- నేడు ఖమ్మం నగరంలోని మిర్చి మార్కెట్ ఎదుట ధర్నా : వెంకట్ రెడ్డి



**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 17:** మిర్చి పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడంతోపాటు బోర్డు ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల ముత్తగూడెంలో రైతు సంఘం ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ... వడ్డీలు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతు నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఆ రైతు కష్టాన్ని వ్యాపారులు , అధికారులు సొమ్ము చేసుకుంటున్నారని దుయ్యబట్టారు. తక్షణమే ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సభ్యులు మిడ కంటి చిన్న వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... గత సంవత్సరంలో కింటా ధర రూ.25వేలు పలికినప్పుడు నేడు 9, 10, 11వేలకు పడిపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇది అధికారులు, దళారులు కలిసి చేస్తున్న నాటకంగా కనిపిస్తుందన్నారు. ఈ వ్యవహారాలను నిరసిస్తూ మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలని నేటి ఉదయం 10 గంటలకు ఖమ్మం లోని మిర్చి మార్కెట్ వద్ద సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బానోతు రాంకోటి, ఎడ్లపల్లి శంకరయ్య, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, రైతు సంఘం ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు మామిడి శంకర్ రెడ్డి, వెన్నం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో మాజీ మంత్రి వనమా దంపతుల ప్రత్యేక పూజలు

## ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన పూజారులు

**పాల్వంచ ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ నాయకులు వనమా వెంకటేశ్వరరావు దంపతులు సోమవారం మండల పరిధి లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వనమా దంపతులకు పెద్దమ్మ తల్లి ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూజలు చేయించారు. అనంతరం వనమా మాట్లాడుతూ ముల్లోకాలకు అధిపతిగా ఉన్న శివుని ఆలయాన్ని పాల్వంచ లోని జగన్నాధపురం లో గల పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శివాలయాన్ని ఏర్పాటు చేయటం హర్షినియమన్నారు. శివ పార్వతులకు వనమా ఆయన సతీమణి పద్మావతి లు పట్టు వస్త్రాలను సమర్పించారు. భక్తిశ్రద్ధలతో ఆ దంపతులిరువురు శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారి ఆ దంపతులకు తీర్థప్రసాదాలు అంద చేశారు. ఈ కార్యక్రమంలో వారితో తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.









# జర్నలిస్టులకు కేటాయించిన భూమిని ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి

■ ఇళ్ల స్థలాల కేటాయింపులో నిర్లక్ష్య వైఖరికి చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు






**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 17:** ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల స్థలాన్ని తక్షణమే జర్నలిస్టులకు అప్పగించి స్థలాలను పంపిణీ చేయాలని, అందుకు అవసరమైన కార్యాచరణను వేగవంతం చేయాలని ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధికారులను డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారని, గత సర్కార్ జర్నలిస్టులకు 23.2 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసి జీవోను విడుదల చేసిందని, కానీ రోజురోజుకు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జర్నలిస్టులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం హౌసింగ్ సొసైటీ కి తక్షణమే భూమిని అప్పగించి జర్నలిస్టులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు జర్నలిస్ట్ యూనియన్లు, హౌసింగ్ కమిటీ, ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీతో సమన్వయంగా వ్యవహరించి సమస్య పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సూచించారు. సభ్యత్వాలు రాని జర్నలిస్టులకు తక్షణమే సభ్యత్వాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాల సాధన కోసం ఇకపై దశల వారి ఆందోళనలు నిర్వహించాలని, అందుకు అవసరమైన జేఏసీని ఏర్పాటు చేయాలని కోరారు. దశలవారి ఉద్యమంలో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు, పలు విభాగాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన చొరవ మూడు యూనియన్లు, హౌసింగ్ కమిటీ తీసుకోవాలని సూచించారు. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల భూమిని జర్నలిస్టులకు అప్పగించే అంశంలో తీవ్ర నిర్లక్ష్యం వైఖరికి నిరసనగా జర్నలిస్టులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి జె ఎఫ్ నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, సీనియర్ డెస్క్ జర్నలిస్టులు నారాయణ రావు, ప్రసాద్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే జానీ పాషా, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, మేడి రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, సూర్య బ్యూరో సత్యనారాయణ, మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజా, శ్రీదేవి, జర్నలిస్టు నాయకులు సంతోష్, అంతోటి శ్రీనివాస్, పానకాలరావు, తిరుపతి రావు, గోవింద్, వెంకటరెడ్డి, హుస్సేన్, వెంకటాద్రి, నాగేష్, గణేష్, సూర్య, శ్రీధర్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించండి

■ కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కొత్తగూడెం ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను సోమవారం ఆదేశించారు.గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు....కొత్తగూడెం పట్టణంలో నివాసం ఉంటున్న ఆకుల నాగేశ్వరరావు అక్షర టౌన్ షిప్ కొత్తగూడెం బ్రాంచ్ లో నాలుగు లక్షల రూపాయలు నెల వడ్డీకి డిపాజిట్ చేసి ఉన్నానని,అందులో మూడు లక్షల రూపాయలు గడువు తీరిన పైకము చెల్లించడం లేదని ఈ విషయమై మేనేజర్ 3 లక్షల రూపాయలకు చెక్కు ఇచ్చి ఉన్నారని,అవి బ్యాంకులో వేయగా రిటన్ అయ్యాయని కావున నా డబ్బులు ఇప్పించగలరని అని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం కొత్తగూడెం ఎస్పీకి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన బద్రు తన భూమిని గిరిజనేతరులు ఆక్రమించుకొనుగా భద్రాచలం ఎస్ డి సి జె డబ్ల్యూ వారి కోర్టులో ఎల్ టి ఆర్ కేసు పెట్టగా 22/5/2019 న ఆర్డర్లు ఇస్తూ నా భూమిని అప్ప చెప్పమని పాల్వంచ తహసిల్దార్ కు ఆర్డరు ఇచ్చినారని కానీ తహసిల్దార్ పాల్వంచ వారు నా భూమిని నాకు అప్పగించడం లేదని సదరు ఆర్డర్ ప్రకారం నా భూమిని నాకు అప్పగించమని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. దమ్మపేట మండలం బాలరాజు గూడెం గ్రామంలో నివాసం ఉంటున్న శ్రీరాముల బుచ్చి బ్రహ్మం దమ్మపేట మండలం పట్వారి గూడెం రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 3/ఇ లో 0-03, సర్వేనెంబర్ 4/ఇ లో 0-12 కుంటలు, సర్వేనెంబర్ 4/అ లో 0-10 కుంటల పట్టాభూమి ఉన్నదని,వారసత్వంగా మా తల్లి రాసి ఇచ్చిన భూమిని మా అన్న కుమారుడు శ్రీరాముల శ్రీనివాసరావు ఆక్రమించారని కావున విచారణ చేపట్టి సదరు భూమి ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలను నిమిత్తం దమ్మపేట తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు.

# బాలానగర్లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు బాలనగర్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఈమేరకు పెద్దయ్యపల్లి చౌరస్తాలో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి కేకులు ఒకరికొకరు తినిపించుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాలనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ వాల్యా నాయక్, మాజీ వైస్ ఎంపీపీ లు వెంకట గోపీ నాయక్, నాగేందర్ నాయక్, హరికిషన్, నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ జాతిపితగా, తెలంగాణ రాష్ట్రం సాధించిన నేతగా కేసీఆర్ చరిత్ర పుటల్లోకి ఎక్కారని గుర్తు చేశారు. రాబోయే కాలంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని, స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చాటాపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ అభిమానులు, లక్ష్మారెడ్డి అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు





**కొత్తగూడెం ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమ నేత రాష్ట్రం సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 71వ జన్మదిన సందర్భంగా కార్పొరేట్ ఏరియా టీబీజీకేఎస్ ఆఫీస్ లో కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రెసిడెంట్ మిర్యాల రాజిరెడ్డి, రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్ర%శీ% కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. అనంతరం జ్యోతి వృద్ధాశ్రమంలో పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఎల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జాఫర్ హుస్సేన్,సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ వసికర్ల కిరణ్, సెంట్రల్ కమిటీ మెంబర్స్ రా సూరి శంకర్, కాగితపు విజయ్ కుమార్, డి వి వి నాగేంద్ర ప్రసాద్,అన్వేష్,బ్రాంచ్ సెక్రెటరీ అశోక్, పిట్ సెక్రటరీ సూరజ్, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, తిరుపతి,శైలేష్, అరుణ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొగర రాజశేఖర్, కాజా బక్ష, బోట్ల స్వామి, నాగరాజు, మొక్కల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఓబీసీ సమావేశంలో పాల్గొన్న అల్లాడి





**జూలురుపాడు,ఫిబ్రవరి 17 (నవ భూమి ప్రతినిధి):-**రాష్ట్ర రాజధాని లో గల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీ భవనంలో సోమవారం రాష్ట్ర స్థాయి ఓబిసి విభాగం సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షులు అజయ్ సింగ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ఓబీసీ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సమావేదానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులు,మండలానికి చెందిన అల్లాడి నరసింహారావు పాల్గొన్నారు.ఆయన తో పాటు జూలూరుపాడు మండల ఓబిసి అధ్యక్షులు గోపు రామకృష్ణ,కొత్తగూడెం పట్టణ ఓబిసి అధ్యక్షులు అమరగాని జయప్రకాష్ పాల్గొన్నారు.

# కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా రోగులకు పాలు, పండ్ల పంపిణి







**కొత్తగూడెం ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి రేగళ్ల ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు, రోగులకు పాలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూగర్మాజీ చైర్మన్ అన్వర్ పాషా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్లు శేషాద్రి వినోద్, పొగాకు వెంకటేశ్వర్లు, మైనారిటీ అధ్యక్షులు ఎగ్బాల్, బట్టు కనకరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్క మధు, టీ టైప్ మునీర్ బాయ్ , అజ్మీరా విజయ్ కుమార్, మాజీ సర్పంచులు కోరెం చంద్రశేఖర్, తాదురి రజాక్, మాజీ వార్డు మెంబర్లు పొదిలి వెంకటాచలం, యర్రబడి శ్రీను, చిర్రా ఎంకన్న, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ తుంపిరి ప్రసాద్, రేగళ్ల బాలకృష్ణ, రామకోటి, తరాల దాము, బాలు, సంగెం నాగేందర్, రసూల్, లావుడియా పూర్ణ, రాజవరపు మురళి, మెరుపు రమేష్, లోతు వాగు మైబూబ్, రేపల్లి రాము తుర్పాటి కట్టమల్లు, రిజ్వాన్, భరత్, హరి సింగ్, సాగర్, హెమ్లు, రవి తదితరులు పాల్గొన్నారు. పూర్ణ ఆధ్వర్యంలో.... లావుడ్య పూర్ణ టిఆర్ఎస్ పార్టీ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆధ్వర్యంలో కేసీఆర్ 71 పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు.

# మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే ఆదినారాయణ

**దమ్మపేట ఫిబ్రవరి 17 నవభూమి:** దమ్మపేట అశ్వారావుపేట మండలాలలో సోమవారం పర్యటించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా స్వగ్రామం గండుగులపల్లిలో కొత్తగుళ్ల వాసు మనవరాలి నూతనవస్త్రాలంకరణ వేడుక, జమేదార్ బంజర పంచాయతీ కారంగుంపులో తాటి కృపాకరరావు - నాగమణి దంపతుల కుమార్తె పుష్పాలంకరణ వేడుకలలో చిన్నారులను దీవించారు. అశ్వారావుపేట మండలం జమ్మిగూడెం గ్రామంలో కోలా వెంకన్న - లక్ష్మీ దంపతుల కుమారుడు సాయిగణేష్ - నాగదుర్గాదేవి నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. గండుగులపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ జూపల్లి ఉపేంద్రబాబు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. రెడ్యాలపాడు గ్రామంలో ఉడతనేని సాంబశివరావు సతీమణి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తంచేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.









# ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించిన ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** మహబూబ్ నగర్ జిల్లాలోని బాలనగర్ మండల కేంద్రంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆదివాసీ కాంగ్రెస్ ఉమ్మడి మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో ఆకస్మికంగ సందర్శించి వివిధ సమస్యల పైన వి.లింగం నాయక్ చైర్మన్ సందర్శించారు. కార్యక్రమంలో కొన్ని సమస్యలపైన ఆరాధించారు.. పెరిగిన కాస్మొటిక్ ఛార్జ్ ప్రకారం మెను ఇంప్లమెంట్, నాణ్యమైన భోజనం ఏర్పాటు గురించి, ప్రిన్సిపల్ లక్ష్మారెడ్డిని, వైస్ ప్రిన్సిపల్ ని అడిగి చర్చించడం జరిగింది. ప్రస్తుతం బాలికలకు కేటాయించిన డార్మేంట్రి నిరుపయోగంలో ఉంచడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఉండాల్సిన స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లో స్థానికంగా లేకున్నా రిజిస్టర్ పెట్టడంపై వారిపైన ఆగ్రహించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న పారిశుద్ధ్య సౌకర్యాలు సరిపోవు విద్యార్థుల సంఖ్య అవసరాలకు సరిపోవడం లేదని, పరిశుభ్రత ప్రమాణాలు సరిగా లేకపోవడం వల్ల విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందన్నారు. పారిశుద్ధ్య సౌకర్యాలను తక్షణమే మెరుగుపరచడం, నిర్వహించడం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, బద్రు నాయక్ మండల ఆదివాసీ చైర్మన్, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చర్లలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



చర్ల ఫిబ్రవరి 17 నవభూమి దినపత్రిక: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రధాత, బంగారు తెలంగాణ నిర్మాత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ బాపు కి జన్మదినం సందర్భంగా చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ గార్ల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయ ఎంఎల్‌సి ప్రచారంలో బిజెపి నేత



జూలూరుపాడు, ఫిబ్రవరి 17 (నవభూమి ప్రతినిధి):-నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి గెలుపు కోసం బిజెపి నాయకులు గోలి మసుదన్ రెడ్డి సోమవారం విస్తృత ప్రచారం చేశారు. మండల పరిధిలో గల పాపకొల్లు,పడమటి నరసాపురం,కాకర్ల,గుండెపుడి పాఠశాల లలో ఉపాధ్యాయులను కలిసి సర్వోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, బిజెపి జిల్లా నాయకులు తెల్లం నరసింహారావు, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్,గోపాల్ రావు, నర్వనేని కృష్ణ,వాసు,వందనపు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యా సంస్థలకు చాత్రలయ పురస్కారం

ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 17: విద్యారంగంలో చేస్తున్న కృషికి గర్వ కారణంగా సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు త్రివేణి విద్యా సంస్థకు ఛాత్రలయ పురస్కార్ (బెస్ట్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్) అవార్డును అందించారు. లలిత కళా తోరణం, హైదరాబాద్ లో ఆదివారం హట్టహాసంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సినీనటులు రావు రమేష్ చేతుల మీదుగా ఈ అవార్డు ను విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అందుకున్నారు. కార్యక్రమంలో సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్ష లో ఖమ్మం త్రివేణి స్కూల్లో 8వ తరగతి చదువుతున్న లోచన్ డిస్ట్రిక్ట్ మొదటి ర్యాంక్ మరియు 10వ తరగతి చదువుతున్న జోషిక డిస్ట్రిక్ట్ రెండవ ర్యాంక్ సాధించి బహుమతులను స్వీకరించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేసి త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ త్రివేణి కీర్తి ప్రతిష్టలను నలు దిక్కులా వ్యాపించేలా చేస్తున్నారని ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంచిని మానవత్వాన్ని పెంచి సమాజంలో శాంతి సామరస్యాన్ని పెంచే రంజాన్

- రంజాన్ మాసానికి స్వాగతం
- మౌలానా హామీద్ ముహమ్మద్ ఖాన్, డైరెక్టర్ జమాతే ఇస్లామి హింద్ కేంద్ర సభ్యులు



కొత్తగూడెం ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి: మనందరి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, పుట్టిన ప్రతి జీవికి మరణం తథ్యం అని, ఈ చావు పుట్టుకల నడుమ జీవిత మర్మాన్ని వివరించి సరిఅయిన ఋజుమార్గం చూపే ఖురాన్ అవతరణ రంజాన్ మాసం లో జరిగింది అని జమాతే ఇస్లామి హింద్ కేంద్ర సభ్యులు మౌలానా హామీద్ ముహమ్మద్ ఖాన్ అన్నారు. పవిత్ర రంజాన్ రాక సందర్భంగా జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్ మరియు రామవరం శాఖ ఆధ్వర్యంలో రామవరం జమా మస్జీద్ లో జరిగిన ఇస్తేఖ్ బాల్- ఏ -రంజాన్, రంజాన్ మాసానికి స్వాగతం అన్న అంశంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సకల చెడులకు దూరంగా ఉంటూ, ఖురాన్ చూపిన మార్గంలో నడిచి మరణానంతరం శాశ్వత స్వర్గం పొందేందుకు ఉపవాసాలు తప్పని సరి చేయబడ్డాయి అని అన్నారు. ఉపవాసాల ద్వారా ఆకలి అంటే ఏమిటో ఆచరణతో తెలుసుకుని పేదవారిని ఆదుకునే గుణం అలవడుతుంది అని అన్నారు. ముఫ్తీ మౌలానా ఇస్మాయిల్ మాట్లాడుతూ, రాబోయే రంజాన్ సమాజం లో శాంతి సౌభ్రాతృత్వం పెంచి మానవులంతా కలిసి మెలిసి జీవించే లా పై వాడు దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఫారూఖ్ యజ్దాని, షేఖ్ అబ్దుల్ బాసిత్, మస్జీద్ అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, బాబా భాయ్, షరీఫ్, హాఫజుద్దీన్.ఖమర్, జాకీర్ ,ఆలం, షమీం, జిల్లా అధ్యక్షురాలు పర్వీన్, నస్రా, సుమారు ఆరువందల మంది మహిళలు పురుషుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిర్చి రైతులను ఆదుకోండి: సిపిఎం



చర్ల ఫిబ్రవరి 17 నవభూమి ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, పంట నష్టపోయిన రైతులకు లక్ష రూపాయలు నష్టపరిహార ఇవ్వాలని, తెగుళ్ళతో సతమతం అవుతున్న రైతుల మిర్చి క్వింటాలకు రూ. 25000 లకు కొనుగోలు చేయాలని సిపి ఐ (ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. నానాటికి కుదేళ్ల అవుతున్న మిర్చి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ( ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలో గల గోదావరి తీర ప్రాంత మిర్చి తోటలను మండల జిల్లా కమిటీ సభ్యులతో కలసి ఆయన సందర్శించి నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ఎకరా మిర్చి పంట పండించడానికి అయ్యే ఖర్చు మిర్చి పంటలకు వచ్చే తెగుళ్లు ,పంట చేతికి వచ్చాక వచ్చే రాబడి ఎంత నష్టం వస్తుంది సవివరంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎకరం పంట పండించడానికి కౌలుకు గాను 50 నుంచి 70000 ఖర్చు కాగా మాల్చింగ్షేపర్,పైపులు ,విత్తనాలు, దుక్కులు, వ్యవసాయ కూలీల వెలిసి మూడు లక్షల వరకు ఖర్చు వస్తుందని రైతులు తనకు వివరించారని మిర్చి పంటను ఆశించి నల్లి కారణంగా దిగుబడి తగ్గడం తోపాటు మార్కెట్లో మిర్చి రేటు గణనీయంగా తగ్గిపోవడం వలన చిన్న కారు రైతులు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మరింత నష్టాల ఊబిలోకి వెళు న్నారని ఆయన తెలిపారు. ఆనంద కాలనీ కి చెందిన సుమారు 50 మంది కవులు రైతులు ఎకరం రెండు ఎకరాల మిర్చి పంట సాగు చేయడం జరిగిందని, ప్రతి ఒక్క రి మిర్చి పంటకు నల్లి సోకడం వలన పూత, పిందె దశలోనే మిర్చి పంట తీవ్రంగా వైరస్ బారిన పడి నిరుపేద రైతులకు తేలుకోలేనంత నష్టం కలిగిందని ఆయన వాపోయారు. తెగుళ్లతో కూడిన మిర్చి పంటల వలన నష్టపోయిన ప్రతి రైతును తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తెగుళ్ల బారిన పడి పంట నష్టపోయిన రైతులకు రూపాయలు లక్ష నష్టపరిహారం వెంటనే అందించడం కోసం కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా హార్టికల్చర్ అధికారులను మండలానికి పంపించి మండల వ్యాప్తంగా సాగుబడి చేసిన పదివేల ఎకరాల మిర్చి పంటలను క్షేత్రస్థాయి పరిశీలన జరిపినల్లితోసతమతమవుతున్న రైతుల జాబితాను తయారుచేసి వెంటనే నష్టపరిహారం ఇవ్వడంతో పాటు వారు పండించిన క్వింటాల వెండు మిర్చికి రూపాయలు 25000 మద్దతు ధర లభించే విధంగా చర్యలు చేపట్టాలని మచ్చ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో జిల్లా కమిటీ సభ్యులు కొలగాని బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు పొడుపుకంటి సమ్మక్క ,దొడ్డి హరినాగ వర్మ, పామారు బాలాజీ భీమగోని నవీన్, రైతులు కోర్సం రాంబాబు,శ్యామల వెంకటేశ్వర్లు, సోయం ధనమ్మ, కొర్సా లక్ష్మీ ,కొర్సా శ్రీను ,కారం ముత్తయ్య ,సోలం వెంకటలక్ష్మి రాములు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు





జూలూరుపాడు,ఫిబ్రవరి 17 (నవ భూమి ప్రతినిధి):-బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మ దిన వేడుకలు మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, వైరా నియోజక వర్గ ముఖ్య నాయకులు లకావత్ గిరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కు విశేష కృషి చేసిన ఘనత కే సీ ఆర్ కు దక్కిందన్నారు. తొలి ముఖ్య మంత్రి గా ఆయన పరి పాలన స్వర్ణ యుగం అన్నారు. దశాబ్ద కాలం అభివృద్ధి సంక్షేమ రంగాలను జోడెద్దు మాదిరిగా నడిపి తెలంగాణ ఖ్యాతిని దశ దిశల చాటిన మహనేత కే సీ ఆర్ అని ప్రశంసించారు.రైతు,దళిత, గిరిజన వర్గాల పురోభివృద్ధి కి పాటు పడ్డారని అన్నారు. తొలుత పార్టీ కార్య కర్తలతో కలిసి కే సీ ఆర్ కోసం స్థానిక సాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బైక్ ర్యాలీ అనంతరం కార్యకర్తలతో కలిసి కేక్ కోసి శుభాకాంక్షలు తెలి పారు.అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మొక్కలు నాటారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లంకి సత్య నారాయణ,పోలుదాస్ కృష్ణమూర్తి, చావా వెంకట రామారావు,భూక్యా సేవా, చాపలమడుగు రామ్మూర్తి,లకావత్ హేమ్లు, రెడ్డిబోయిన రాము,భూక్యా జోహార్ లాల్, కోడెం సీతకుమారి,వాడ వెంకటేశ్వర్లు,ఈసాల వెంకటేశ్వర్లు,భూక్యా రాములు,బాణోత్ హరిలాల్, వాంకుడోత్ వెంకన్న,దుద్దుకూరి కృష్ణ ప్రసాద్, గుమ్మడి వెంకటేశ్వర్లు, సిద్దిబోయిన పుల్లారావు, తది తరులు పాల్గొన్నారు.